విశాలాంధ్ర
శ్రీకాకుళం
శుక్రవారం 14, నవంబర్ 2025

చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నేరం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : భారత రాజ్యాంగం ద్వారా ప్రజలకు తగిన హక్కులు కల్పించబడ్డాయని, రాజ్యాంగాన్ని పరిరక్షించే ప్రధాన న్యాయ వ్యవస్థ సమున్నతమైందని స్థానిక మండల న్యాయసేవా సంఘం అధ్యక్షులు జూనియర్ సివిల్ జడ్జి పి.పరేష్‌కుమార్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం తేలుకుంచి గ్రామంలో నిర్వహించే ప్రత్యేక శిబిరంలో భాగంగా న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఎన్.ఎస్.ఎస్ పి.ఓ పాండవ సంతోష్‌కుమార్ అధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జూనియర్ సివిల్ జడ్జి విద్యార్థులతో మమేకమై వారి రాజ్యాంగ హక్కులు బాధ్యతలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ హేమలత, మాజీ ఎమ్పీటీసి మేరుగు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు విచారణకు డా.సీదిరి

విశాలాంధ్ర-పలాస: కాశీబుగ్గ పోలీసు స్టేషన్‌లో మాజీ మంత్రి డా. సీదిరి అప్పలరాజుపై కేసు నమోదైన నేపథ్యంలో గురువారం డా. అప్పలరాజు పోలీసు స్టేషన్‌లో జరిగే విచారణకు హాజరయ్యారు. రెండోసారి మాజీ మంత్రి అప్పలరాజు కు పోలీసులు నోటీసులిచ్చిన సందర్భంగా డా. అప్పలరాజు తన న్యాయవాదితో కలిసి కాశీబుగ్గ టౌన్ సిఐ సూర్యనారాయణ ఎదుట విచారణకు హాజరై తన వాదనను వినిపించారని తెలుస్తోంది. 2024 వ సంవత్సరంలో నమోదైన క్రిమినల్ కేసుకు సంబంధించి అప్పలరాజు ను సీఐ సూర్య నారాయణ పలు ప్రశ్నలు అడిగి స్టేట్ మెంట్ ను రికార్డు చేశారు. బాధితులకు న్యాయం చేయని పక్షంలో పోలీసు స్టేషన్ కు పసుపు రంగు వేయాలని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు చేసిన వ్యాఖ్యలపై కేసు నమోదైన నేపథ్యంలో అప్పలరాజు వాంగ్మూలాన్ని రికార్డు చేసినట్లు తెలుస్తోంది. అలాగే పలాస ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద ధర్నా చేసి ఆందోళనకు దిగిన కేసుపై అప్పలరాజు ను కాశీబుగ్గ సిఐ సూర్య నారాయణ విచారణ చేసి స్టేట్ మెంట్ రికార్డు చేసినట్లు తెలుస్తోంది.అప్పలరాజు పై పెండింగ్ లో ఉన్న అన్ని కేసుల పై విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఆర్జీయూకేటీ క్యాంపస్‌లో ఆందోళన

- 8 మంది విద్యార్థులపై మృతుడి తల్లి ఫిర్యాదు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల: ఎచ్చెర్ల మండలం ఎస్ఎంపురం కొండపై ఉన్న ఆర్జీయూకేటీ, శ్రీకాకుళం క్యాంపస్‌లో ఇంజనీరింగ్ ఈఈఈ బ్రాంచ్ తృతీయ సంవత్సరం చదువుతున్న ప్రత్తిపాటి సృజన్ (20) ఆత్మహత్యపై గురువారం క్యాంపస్ ఆవరణలో సుమారు 5 గంటల పాటు ఆందోళన చేపట్టారు. గుంటూరుకు చెందిన సృజన్ 2021-22 విద్యా సంవత్సరంలో ఇక్కడి క్యాంపస్లో జాయినయ్యాడు. ఓ వైపు మిడ్ పరీక్షలు జరుగుతున్న సమయంలో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. సృజన్ తల్లిదండ్రులు జ్యోతి, శివకృష్ణ ప్రసాద్‌లు ఉదయం 6 గంటలకు క్యాంపస్‌కు చేరుకున్నారు. తన కుమారుడు మృతికి క్యాంపస్‌లో పర్యవేక్షణ కొరవడమే కారణమని బోరున విలపించారు. ఒక్కొక్కరుగా విద్యార్థులంతా వారి చుట్టూ చేరి వారిని ఓదార్చే ప్రయత్నం చేశారు. పరిస్థితిని గమనించిన క్యాంపస్ అధికారులు మిగిలిన విద్యార్థులను నివారించే ప్రయత్నించినా.. విద్యా ర్థులు వారిని బేఖాతరు చేసి ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆత్మహత్యకు గల కారణాలను పూర్తిస్థాయిలో వెలికితీయాలని వారంతా డిమాండ్ చేశారు. క్యాంపస్ డైరెక్టర్ కార్యాలయం బయట వీరంతా బైఠాయించి న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించేది లేదని భీష్మించుకుని కూర్చొన్నారు. కొంతమంది సీనియర్ విద్యార్థుల వేధింపుల వల్లే తమ కుమారుడు ప్రాణాలు తీసుకున్నాడని, వారిని శిక్షించాలని సృజన్ తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

పోలీసుల రంగ ప్రవేశం:
ఆర్జీయూకేటీ క్యాంపస్లో మృతుని తల్లిదండ్రులు, విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో పోలీసులు రంగప్రవేశం చేశారు. శ్రీకాకుళం డీఎస్పీ వివేకానంద, జేఆర్పురం సీఐ ఎం.అవతారం, ఎస్ఐలు వి.సందీప్‌కుమార్, జి.లక్ష్మణరావు, వై.మధుసూదనరావు పోలీసు బలగాలతో క్యాంపస్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

డీఎస్పీ వివేకానంద మాట్లాడుతూ మృతుని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని, చట్టం ముందు అందరూ సమానమేనన్నారు. విద్యార్థి సృజన్ ఆత్మహత్యకు కారణమని తల్లి చేసిన ఫిర్యాదు మేరకు 8 మంది విద్యార్థులను పోలీసులు తీసుకెళ్లడంతో ఆందోళనకారులు కొంతమేరకు శాంతించారు. సుమారు 5 గంటల పాటు ఆందోళన చేపట్టారు. ఉదయం 11 గంటల తర్వాత విద్యార్థులు ఎవరి తరగతులకు వారెళ్లిపోయారు.

- నిజనిర్ధారణకు అంతర్గత కమిటీ:
ఆర్జీయూకేటీ శ్రీకాకుళం క్యాంపస్‌లో విద్యార్థి సృజన్ ఆత్మహత్యపై విచారణకు వర్సిటీ అధికారులు అంతర్గత కమిటీని నియమించారు. ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ డాక్టర్ సండ్ర అమరేంద్రకుమార్ క్యాంపస్‌కు చేరుకుని విద్యార్థులు, అధికారులు, అధ్యాపకులతో మాట్లాడి పరిస్థితి చక్కదిద్దే ప్రయత్నం చేశారు. మృతుడు సృజన్ తల్లి ఫిర్యాదు మేరకు క్యాంపస్లో నాలుగో సంవత్సరం చదువుతున్న వివిధ బ్రాంచ్లకు చెందిన 8 మంది విద్యార్థులపై పోలీసు కేసు నమోదైంది. వీరిపై 108 బీఎన్ఎస్ సెక్షన్ కింద కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. శ్రీకాకుళం సర్వజనాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

మండల తెలుగు యువత అధ్యక్షులుగా వాలిపిల్లి

విశాలాంధ్ర - కొత్తూరు: టీడీపీ అనుబంధ కమిటీ ఎన్నికలు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అందులో భాగంగా కొత్తూరు మండల తెలుగు యువత అధ్యక్షులుగా ఇరపాడు గ్రామానికి చెందిన వాలిపిల్లి వెంకట రమణ ఎన్నికయ్యారు. ఈయన గత ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేశారు. తనకు ఈ పదవిని అప్పగించిన ఎమ్మెల్యే మామిడికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో టీడీపీ పటిష్టానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

ఏజీపీ వివేకానందకు సత్కారం

విశాలాంధ్ర-టెక్కలి: ఇటీవల కోర్ట్ ఏజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ న్యాయవాది డి.వి. వివేకానందను ఏపీయూడబ్ల్యూజే టెక్కలి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బెండీ నర్సింగరావు, సభ్యులు గురువారం ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలియజేశారు. ఆయనను దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా

నరసింగరావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా న్యాయవాదిగా ప్రజలకు ఎన్నో సేవలు అందించినందుకు తగిన ఫలితం దక్కిందని, ప్రభుత్వ ఏజీపీగా రెండవసారి నియమించడం చాలా ఆనందంగా ఉందన్నారు. న్యాయవాది వివేకానంద మాట్లాడుతూ మీడియా మిత్రులు అన్ని విధాలుగా సహకరించి ప్రోత్సహిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కె.రమేష్, పీ.తేజ, ఈశ్వర్‌రావు, ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాయితీ విత్తనాలను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి: ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రాయితీపై అందిస్తున్న మేలైన రకాల విత్తనాలను సద్వినియోగం చేసుకుని, లాభసాటి వ్యవసాయం చేయాలని సంతబొమ్మాళి మండల టీడీపీ నాయకులు కోరారు.

మండలకేంద్రంలో ఉన్న రైతు భరోసా కేంద్రం వద్ద వ్యవసాయశాఖ ద్వారా రైతులకు రాయితీపై అందిస్తున్న రబీ సీజన్‌కు సంబంధించి పెసర, మినుము, కట్టిజనుము, రాగి విత్తనాలు పంపిణీ చేశారు. వ్యవసాయాధికారి రాళ్లపేట అప్పారావు మాట్లాడుతూ ప్రభుత్వ రాయితీ పోనూ పెసర 4కేజీలు 378/-, మినుము 386.40, రాగులు 2 కేజీలు 69/-, కట్టిజనుము 10కేజీల పేకెట్ 545/- చెల్లించి విత్తనాలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంతబొమ్మాళి పీఏసీఎస్ చైర్మన్ కూచెట్టి కాంతారావు, మండల టిడిపి అధ్యక్షులు జీరు భీమారావు, మండల కన్వీనర్ రెడ్డి అప్పన్న, మాజీ జడ్పిటిసి, కోట బొమ్మాలి డిసిసిబి వైస్ చైర్మన్ బాడాన వెంకటరమణమ్మ, డిసిసిబి డైరెక్టర్లు సూరాడ ధనరాజు, చింతాడ భీమారావు, సాగునీటి సంఘం అధ్యక్షుడు అల్లు రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు చిదపాన ధర్మార్జునరెడ్డి, కర్రి విష్ణుమూర్తి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ అట్టాడ రాంప్రసాద్, మండల టి.డి.పి నాయకులు మెండ అప్పారావు, దూపాన రమణారెడ్డి, పుక్కళ్ళ శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

కళ్లేపల్లిలో క్లీన్ అండ్ గ్రీన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: కళ్లేపల్లిలో కాకినాడ ఆదిత్య మహిళా కళాశాల వాళ్ళు నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా ఆరవ రోజు గ్రామంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. పరిసరాలు పరిశుభ్రత, రక్తదానంపై అవగాహన కల్పించారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సిపిఆర్‌పై అవగాహన నిర్వహించారు. ప్రిన్సిపాల్ కె.శివశంకర్ మాట్లాడుతూ గ్రామం పరిశుభ్రంగా ఉంటే మనం బాగుంటామన్నారు. కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ జె.లక్ష్మి, విఆర్వో అల్లు రామకృష్ణ, కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓలు హరి మానస, పైడిరాజు పాల్గొన్నారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

విశాలాంధ్ర-కవిటి: మొక్కలు నాటడంతో పర్యావరణాన్ని రక్షించుకోగలమని ఎస్వీజె డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎం.భాస్కరరావు అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ఆదేశాలు మేరకు కవిటి

ఎస్వీజే ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నెలవంక, దుర్గాంపుట్టుగ గ్రామాల్లో గురువారం స్వచ్ఛభారత్, మొక్కలు నాటడం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డ్రగ్స్ వాడితే కలిగే అనర్థాలపై యువకులకు, గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో ఆర్.మహేష్, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ గీత దాటొద్దు

- పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే కూన పిలుపు

విశాలాంధ్ర-ఆమదాలవలస: టిడిపి ఔన్నత్యాన్ని పెంచే ప్రజా సేవలో ప్రతి ఒక్కరూ మమేకమవ్వాలని, కార్యకర్తలే పార్టీ రథసారథులని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. గురువారం మండల క్లస్టర్లు, గ్రామ బూత్ కమిటీల సభ్యులు, ప్రమాణ స్వీకార మహోత్సవం ప్రైవేట్ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సమావేశం పార్టీ పరిశీలకుడు మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కూన మాట్లాడుతూ క్రమశిక్షణ పునాదులపై నిర్మితమైన టీడీపీలో అందరూ కార్యకర్తలే (తనతో సైతం) అన్నారు. పార్టీ సిద్ధాంతాలకు, క్రమ శిక్షణకు కట్టుబడి ప్రతి ఒక్కరూ పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. రానున్న రెండేళ్లలో రాష్ట్రంలో ఎన్నో పరిశ్రమలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెలకొల్పుతున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు విశాఖ నగరంలోనే 40 వేల ఉద్యోగాలు రానున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్నట్లు తెలిపారు. ముందుగా సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పిరుకట్ల విశ్వప్రసాద్, డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తమ్మినేని గీత, రాష్ట్ర కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, మార్క్ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు శిమ్మ మాధవి, మొదలవలస రమేష్, చాపర సుధాకర్, విజయలక్ష్మి, సంపదరావు మురళీధర్, బోయిన సునీత, కె.వి రాజ్యలక్ష్మి, గోండు రమణమూర్తి, బొడ్డేపల్లి గౌరీపతిరావు, సర్పంచులు, ఎంపీటీసీలు, క్లస్టర్ ఇంచార్జీలు, బూత్ కమిటీ సభ్యులు, తదితతరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆశయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

విశాలాంధ్ర-పోలాకి: ప్రభుత్వ ఆశయాన్ని ప్రతి గడపగడపకు చేరవేయుటములో కార్యకర్తలదే కీలకపాత్రని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మండలంలో ఈదులవలస జిఎస్ఆర్ కళ్యాణ మండపంలో మండల క్లస్టర్ యూనిట్ గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిస్వార్థ ప్రజా సేవకు, క్రమశిక్షణకు మారుపేరు టీడీపీ పార్టీ కార్యకర్తలని, నరకాసురుడి వంటి పాలనను ఎదుర్కొని కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడంలో కార్యకర్తలు చూపిన పట్టుదల, కృషి, త్యాగం ఎంతో గొప్పవన్నారు. నరసన్నపేట నియోజకవర్గ అభివృద్ధి పథంలో వేగంగా దూసుకుపోతుందని, అభివృద్ధితో పాటు సంక్షేమం సమపాళ్లలో కొనసాగుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష చేస్తూ, ప్రజల నుండి

నేరుగా అభిప్రాయాలు తెలుసుకునే విధంగా ప్రజలతో మమేకమవడం తన ప్రధాన కర్తవ్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కోయిలాడ వెంకటేష్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ అనుబంధ కమిటీల సభ్యులు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతీ విద్యార్థి ఉత్తమ పౌరులుగా ఎదగాలి

- లయన్ హారిక ప్రసాద్

విశాలాంధ్ర-గార: ప్రతీ విద్యార్థి బావితర నేతలుగా, నాయకులుగా, ఉత్తమ పౌరులుగా ఎదగాలని లయన్స్ క్లబ్ శ్రీకాకుళం హర్షవల్లి వ్యవస్థాపకులు లయన్ హారికాప్రసాద్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా ముందస్తు వేడుకలను, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం అధ్యక్షులు డా.మేడిశెట్టి సత్యస్వరూప్ ఆధ్వర్యంలో నిర్వహించామని, వ్యవస్థాపకులు హారికాప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకూర్మం నవజీవన్ ట్రస్ట్ ఆవరణలో, ఆశ్రయం పొందుతున్న విద్యార్థులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు లయన్ హారిక ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని జరుపుకుంటారని, భారతదేశపు తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజున, పిల్లల పట్ల ఆయనకున్న ప్రేమను గౌరవిస్తూ, వారి హక్కులు, సంక్షేమం గురించి అవగాహన పెంచడానికి ఈ పండగను నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి లయన్ లక్ష్మణ రావు, లయన్ నీహార్ చంద్, నవజీవన్ పూర్ స్టూడెంట్స్ హాస్టల్ వెల్ఫేర్ కమిటీ శ్రీకాకుళం చైర్మన్ ఉయ్యాల కృష్ణ, వ్యవస్థాపక అధ్యక్షులు డా.కె.శ్రీధర్ ఆచార్య, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం హర్షవల్లి సభ్యులు ఉత్తమ్ కుమార్, లక్ష్మీపతి, డా.వెంకటేష్ పాల్గొన్నారు.

భవిష్యత్తు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌దే అగ్రస్థానం

జూనియర్ సివిల్ జడ్జి వాణి

విశాలాంధ్ర - నరసన్నపేట: భవిష్యత్తులో సాంకేతిక పరిజ్ఞానానికే గుర్తింపు ఉంటుందని, దీనిలో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ప్రోగ్రా మింగ్, డేటా సెన్స్, మిషన్ లెర్నింగ్ ముందుంటాయని, జూనియర్ సివిల్ జడ్జి ఎస్.వాణి అన్నారు. ఐఐటి, మద్రాస్‌తో స్థానిక పద్మావతి జూనియర్ కళాశాల ఒప్పందం కుదుర్చుకుంది. స్కూల్ కనెక్ట్ ద్వారా కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులకు ఆమె ధ్రువపత్రాలు అందజేశారు. అనంతరం జడ్జి వాణి మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై పట్టు ఉన్నవారు రానున్న రోజుల్లో ఉన్నతమైన ఉద్యోగ అవకాశాలు సొంతం చేసుకుంటారని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పద్మావతి జూనియర్ కళాశాల మేనేజ్మెంట్ సభ్యులు ఐఐటి, మద్రాస్ తో ఒప్పందం కుదుర్చుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్, సిహెచ్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ ప్రపంచంతో విద్యార్థులు అనుసంధానం కావడానికి ఐఐటి, మద్రాస్‌తో అవగాహన కుదుర్చుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ, సాయి సంతోషి, న్యాయవాదులు, రోనంకి కృష్ణం నాయుడు, గొండు సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపాల్, ఎం. శ్రీనివాసరావు, అధ్యాపకులు, ఆర్. సింహాచలం, విద్యార్థులు పాల్గొన్నారు.

కమిటీలే గ్రామ అభివృద్ధికి మూల స్తంభాలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: గ్రామస్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు ఏర్పాటుచేసి కమిటీలే అభివృద్ధికి మూల స్తంభాలని నియోజకవర్గ పరిశీలకులు కొండపల్లి అప్పలనాయుడు అన్నారు. గురువారం టెక్కలి నియోజకవర్గ టీడీపీ కమిటీల ప్రమాణ స్వీకారం కోటబొమ్మాలి ఎన్టీఆర్ భవన్లో ఆట్టహాసంగా నిర్వహించారు. స్థానిక టి.డి.పి ఎన్టీఆర్ భవన్లో నందిగాం, టెక్కలి, సంతబొమ్మాళి,

కోటబొమ్మాళి మండలాలకు చెందిన మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ స్థాయి కమిటీలకు నియమితులైనత వారితో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కొండపల్లి అప్పలనాయుడు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సీ చైర్మన్ బగాది శేష, టి.డి.పి నాయకులు పినకాన అజయ్‌కుమార్, బోయిన రమేష్, నంబాళ శ్రీనివాస్, సాసుమంతు అనంద రావు, కర్రి అప్పారావు, వెలమల విజయలక్ష్మి, వెలమల కామేశ్వరరావు, నాలుగు మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడలతోపాటు విద్యలోనూ ప్రతిభ చాటాలి

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం: పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో లో గల గిరిజన సామాజిక భవనం ఆవరణంలో జరుగుతున్న 69వ ఆంధ్రప్రదేశ్ అంతర్జాతీయ పాఠశాల క్రీడల్లో భాగంగా నిర్వహించిన సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు గురువారం విజయవంతంగా ముగిశాయి. పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు (ఎంజీఆర్) ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు ట్రోఫీలు, సర్టిఫికెట్లు, ప్రైజ్ మనీని అందజేశారు. యువ క్రీడాకారులు తమ లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఐటిడిఏ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, క్రీడా సంఘ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పార్టీ పురోగతికి కమిటీలే కీలకం

- ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం

విశాలాంధ్ర - కవిటి: తెలుగుదేశం పార్టీ పురోగతికి గ్రామస్థాయి కమిటీలే కీలకమని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఈ మేరకు గురువారం రామయ్య పుట్టుగలోని తన క్యాంపు కార్యాలయంలో ఇచ్ఛాపురం నియోజకవర్గం కవిటి మండల, టౌన్, గ్రామ, వార్డు, బూత్, క్లస్టర్,యూనిట్, కో- కన్వీ నర్స్ కమిటీల ప్రతినిధులతో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీని కార్యకర్తలే నిలబెట్టారని అన్నారు.

ఈ కార్యక్రమంలో కవిటి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పొందల కృష్ణారావు, మాజీ జడ్పిటిసి సభ్యులు బెందాళం రమేష్ ఏఎంసీ చైర్మన్ మనీ చంద్ర ప్రకాష్ పీఏసీఎస్ అధ్యక్షులు యర్ర.బాసు దేవు ప్రధాన్, ఎస్వి రమణ, జెడ్ఆర్యు సిసి సభ్యులు శ్రీనివాస్ రౌళో, సంతోష్ కుమార్ పట్నాయక్, తెదేపా మండల అధ్యక్షురాలు దేవకి సరోజ్కు మార్ జెన్న, కొర్రాయి వాసుదేవరావు, భీమారావు రౌళో,

బాసుదేవ్ రౌళో, పుల్లట రాజు, వజ్జ రంగారావు, బి.తిరుమల కుమార్, కే లక్ష్మి, మండలంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్డీఏ కూటమి ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర-రణస్థలం: మండల కేంద్రంలో విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ఆధ్వర్యంలో గురువారం ఎన్డీఏ కూటమి ఆత్మీయ కలయిక, కార్తీక మాసం వనసమారాధన జరిగింది. ఈ కార్యక్రమానికి అతిరథ మహారథులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు వేలాది సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు కార్తీక మాసం, అలాగే ఎచ్చెర్ల నియోజకవర్గం క్లస్టర్, యూనిట్, గ్రామ,బూత్ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవాన్ని పురస్కరించుకొని ఎచ్చెర్ల నియోజకవర్గం, రణస్థలం హెడ్ క్వార్టర్‌లో ఏర్పాటు చేసిన ఎన్డీఏ కూటమి ఆత్మ కలయిక, కార్తీక మాస వనసమారాధన కార్యక్రమంలో టీడీపీ, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని దిగ్విజయం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు, స్థానిక ఎచ్చెర్ల నియోజకవర్గం శాసనసభ్యులు నడికుదుటి ఈశ్వరరావు, ఏపీ స్టేట్ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, ఏపీ స్టేట్ తూర్పు కాపు చైర్మన్ శ్రీమతి పాలవలస యశస్విని, టిడిపి పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు మాధవ నాయుడు, విజయనగరం బిజెపి పార్టీ అధ్యక్షులు రాజేష్ వర్మ, ఎచ్చెర్ల నియోజకవర్గం జనసేన ఇన్చార్జ్ విశ్వక్సేన్, చీపురుపల్లి జనసేన ఇన్‌చార్జ్ విసినిగిరి శ్రీనివాస్, బొబ్బిలి నియోజకవర్గం జనసేన ఇన్చార్జ్ గిరాడ అప్పలస్వామి, విజయనగరం పార్లమెంటరీ సీనియర్ నాయకులు త్రిమూర్తుల రాజు, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము తదితరులు పాల్గొన్నారు.

బాల్యం.. భగవంతుడిచ్చిన వరం

బాలల దినోత్సవం ప్రత్యేకం

విశాలాంధ్ర - సరుబుజ్జిలి: ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం బాలల దినోత్సవాన్ని నవంబర్ 20న అధికారికంగా జరుపుకుంటుంటారు. అయితే 1954కి ముందు అక్టోబర్ నెలలో బాలల దినోత్సవాన్ని జరుపుకునేవారు. ఐక్యరాజ్యసమితి నిర్ణయించిన ప్రకారం బాలల దినోత్సవాన్ని మొదటిసారిగా 1954లో ప్రపంచమంతటా నిర్వహించారు. 1959 నవంబర్ 20న బాలల హక్కుల ప్రకటనను ఐరాస సర్వసభ్య సభ రూపొందించిన సందర్భంగా బాలల దినోత్సవాన్ని ప్రపంచమంతటా జరుపుకోవాలని నిర్ణయించారు. 1989లో పిల్లల హక్కులపై నవంబర్ 14న ఓ బిల్లును ఐరాస ఆమోదించింది. ఈ బిల్లును ఆమోదిస్తూ 191 దేశాలు సంతకాలు పెట్టాయి కూడా. పిల్లలు తమ భావాలను, సమాచారాన్ని పంచుకోవడాన్ని, పరస్పర అవగాహనను పెంచుకోవడాన్ని ప్రోత్సహించేందుకు గాను ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధి సభ బాలల దినోత్సవానికి రూపకల్పన చేసింది. ప్రపంచమంతటా పిల్లల సంక్షేమాన్ని ప్రోత్సహించేందుకు పలు చర్యలు చేపట్టడం ఈ చిల్డ్రన్స్ డే లక్ష్యం. అందరూ అనుభవించే బాల్యం.. భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం. అభం శుభం తెలియని ఆ పసి మనసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులు. అందుకు సూచకంగా ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలలో బాలల దినోత్సవం జరుపుకుంటారు. అలాగే మనదేశంలోనూ బాలల దినోత్సవం జరుపుకుంటారు. మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 14న బాలల దినోత్సవం జరుపుకుంటాం. భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున ఈ ఉత్సవం జరుగుతుంది. నెహ్రూకు పిల్లలతో వున్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవం జరుపుకుంటారు. పిల్లలు నెహ్రూను చాచా నెహ్రూ అని ప్రేమగా పిలిచేవారు. భారత తపాలా శాఖ ప్రతి సంవత్సరం ఈ రోజు తపాలా బిళ్ళను విడుదల చేస్తుంది.

కుక్కర్ పేలి ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: మండలం నువ్వలరేవు ఎంపిపి పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా వంట చేస్తున్న సమయంలో కుక్కరు పేలడంతో బైనపల్లి మోహిని, బైనపల్లి హేమ, మువ్వల దశమిలకు గాయాలపాలయ్యారు. గాయాలైన వారిని వైద్యం నిమిత్తం 108లో పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషా ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. గాయాలైన

వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు.

కాశీబుగ్గ కిడ్నాప్ కేసులో ముగ్గురు అరెస్ట్

-ఏ.ఎస్.పి.పి.శ్రీనివాసరావు వెల్లడి

విశాలాంధ్ర-పలాస: ఆమదాలవలసకు చెందిన ప్రస్తుతం పలాసలో నివాసముంటున్న వైశ్యరాజు లక్ష్మీనారాయణ రాజును దౌర్జన్యంగా కిడ్నాప్ చేసిన సంఘటనలో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి పలాస కోర్టుకు తరలించనున్నట్లు ఏ.ఎస్.పి.పి.శ్రీనివాసరావు తెలిపారు.గురువారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైశ్యరాజు లక్ష్మీనారాయణ రాజు తన భవనాన్ని పొట్నూరు వేణుగోపాలరావుకు 65 లక్షల రూపాయలకు లీజుకు ఇవ్వగా తనకు చెల్లించవలసిన సొమ్ము చెల్లించకపోవడంతో ఆ భవనాన్ని బ్యాంకు సిబ్బంది సీజ్ చేస్తుందని వేణుగోపాలరావు పై భవన యజమాని ఒత్తిడి చేశాడు. ఈ క్రమంలో ఆ భవనాన్ని తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు పథకం ప్రకారం రాజును కిడ్నాప్ చేసేందుకు ఈనెల 6న రెండు కారులలో పలాస చేరుకున్నారని తెలిపారు. కిడ్నాప్ అయిన సంగతి తెలుసుకున్న ఆయన భార్య కాశీబుగ్గ పోలీసులు దృష్టికి తీసుకువెళ్లడంతో పోలీసులు అప్రమత్తమై ఎక్కడికక్కడ సమాచారం అందించి దర్యాప్తు చేపట్టగా పోలీసులు తమను వెంటాడుతున్నారనే భయంతో కిడ్నాపర్లు ఆముదాలవలస ఎఫ్ సి గొడౌన్ వద్ద రాజును వదిలిపెట్టి తమ కారులలో పారిపోయారు దీనిపై కాశిబుగ్గ పోలీసులు పొట్నూరు వేణుగోపాలరావును అతనికి సహకరించిన కనుగులవలసకు చెందిన బొడ్డేపల్లి శ్రీనివాసరావును, తోటపాలెం కు చెందిన అలమండ తాతారావు, రాగోలు కు చెందిన పొట్నూర్ జీవన్ కుమార్ లను అరెస్టు చేసి నట్లు చెప్పారు. ఆమదాలవలసకు చెందిన రమేష్, గణేష్ లతో పాటు మరో కారు డ్రైవర్ ను అరెస్టు చేయవలసి ఉందని కిడ్నాప్ కు వాడిన కారులను కూడా సీజ్ చేస్తామని ఏఎస్పి తెలిపారు. విలేకరుల సమావేశంలో కాశీబుగ్గ ఇన్చార్జి డిఎస్పి లక్ష్మణరావు సీఐ పీ.సూర్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజా సేవ లోనే ఎంపీటీసీ బెవర గంగాధర్

- సర్పంచ్ అభ్యర్థి గా పోటీకి సై అంటున్న గంగాధర్

- ప్రజల్లో అనునిత్యం ఎంపీటీసీ గంగాధర్

విశాలాంధ్ర-హిరమండలం: రానున్న స్థానిక సంస్థ ఎన్నికల కు గులు మూరు పంచాయతీ కి సర్పంచ్ అభ్యర్థి గా పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు కొండరాగోలు సెగ్మెంట్ ఎంపీటీసీ బెవార గంగాధర్ గురువారం విశాలాంధ్ర కు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ బెవర గంగాధర్ మాట్లాడుతూ ఎంపీటీసీ గా 2020 ఆగస్టు నెలలో అప్పటి ప్రతి పక్షటీడీపీ పార్టీ నుంచి మంచి మెజారిటీ తో ఎంపీటీసీ గా ప్రజలు నన్ను గెలిపించారని అప్పటి నుంచి ప్రజల్లో ఉండి ఎన్నో సేవా కార్యక్రమం లు చేసి ఉన్నానని తెలిపారు. చాప రాయి గూడ గ్రామంలో శాస్తులుపేట పాఠశాలలో త్రాగునీటి బోరు వేయించానని, అలాగే కొత్త పేట స్కూల్ లో మరుగుదొడ్లు ను నిర్మించానని 7 లక్షలు రూపాయలు తో చిన్న సంఖలి గ్రామ నిర్వశితుల కు రోడ్డు వేయించానని, ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమం లు చేసి ఉన్నానని పేర్కొన్నారు. టీడీపీ ఎంపీటీసీ గా గెలుపొంది ఎంపీపీ తూలుగు మేనక ను ఎంపీపీ గా చేయడానికి నా ఎంపీటీసీ పదవి దోహదపడిందని, అనంతరం వై స్ ఎంపీపీ వంగ పల్ల సావిత్రి ఎన్నికకు కూడా అప్పటి ఎమ్మెల్యే రెడ్డి శాంతి సమక్షంలో వైసీపీ పార్టీ లో చేరడం జరిగిందని అప్పటి నుండి వైఎస్సార్ పార్టీ లోనే కొనసాగుతున్నానని రానున్న స్థానిక సంస్థ ఎన్నికల కు కూడా వైసీపీ నుండే బరిలో ఉంటా నని చెప్పుకొచ్చారు. ఓకే ఒక సారి ఎంపీటీసీ గా రాజకీయ రంగప్రవేశం చేశాను రానున్న గులుమూరు పంచాయతీ సర్పంచ్ బరిలో ఈ సారి పోటీ లో ఉంటానని ప్రజల్లో ఉన్న నన్ను పంచాయతీ ప్రజలు అందరిస్తారని, గులుమూరు పంచాయతీ ని మరింత అభివృద్ధి చేసి ప్రజలు మన్ననలు పొందుతానని గంగాధర్ రావు తెలియజేశారు. తూర్పు కాపు కులం నకు చెందిన బెవర గంగా దర్ అను నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలు సమస్యలు పై పోరాటయోధుడు ఈసారి పంచాయతీ ఎన్నికలు పైనే ద్రుష్టి అంతా పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆశీస్సులు గంగాధర్ పై మెండుగా ఉన్నాయి. జడ్పీటీసీ టికెట్ గానీ ఎంపీటీసీ టికెట్ ఇస్తే పోటీ లో ఉంటానని ఈ సందర్భంగా వెల్లడించారు. మరి కొన్ని విషయాలు ఇంకా త్వరలో నే తెలియజేస్తానన్నారు.

అనుమానాస్పద స్థితిలో ఒడిస్సా వాసి మృతి

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ కాశీబుగ్గ బస్టాండు ఆవరణలో ఒడిస్సా కు చెందిన వ్యక్తి అనుమానాస్పదంగా రక్తపు మడుగుల్లో మృతి చెంది ఉండడాన్ని గురువారం కాశీబుగ్గ పోలీసులు గుర్తించారు.నిత్యం రద్దీగా ఉండే బస్టాండు ఆవరణలో తలకు గాయమై రక్తపు మడుగుల్లో ఉన్న వ్యక్తిని ఎవరైనా హత్య చేశారా లేక ఏదైనా వాహనం ఢీ కొనడం తో మృతి చెంది ఉంటాడా అనేది తెలియాల్సి ఉంది. కాగా మృతుని వద్దనున్న ఆధార్ కార్డు ప్రకారం మృతుడు జగన్నాథ్ బెహరా (50) సొధాసాహి సనాసత గ్రామం గజపతి జిల్లా ఒడిస్సాగా ఆధారాలు లభించాయి. అనుమానాస్పదంగా పడియున్న మృతుని తల కింద లుంగీ పెట్టుకొని పడుకునే భంగిమలో ఉన్నాడు. తలకు గాయాలు ఉండడంతో రక్తం మడుగు కట్టింది. సంఘటన స్థలాన్ని సిఐ సూర్యనారాయణ అర్బన్ ఎస్ఐ చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర-మందస: మండలం కొత్తపల్లి పంచాయతీ లో ఎటువంటి సమస్య వచ్చిన సర్పంచ్ వెంటనే స్పందించి సమస్యను పరిష్కరిస్తున్నారని కొత్తపల్లి ప్రజలు మరియు పాఠశాల సిబ్బంది తెలిపారు. కొత్తపల్లి ఉన్నత పాఠశాల లోని త్రాగునీటి బోర్ హేండిల్ మరియు పై భాగం పోవడంతో ఈ విషయాన్ని సర్పంచ్ దృష్టిలో పెట్టిన వెంటనే కొత్త సామాన్లు తెప్పించి బోర్ బావిని గురువారం మరల మత్తు చేపట్టారని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె వేణుగోపాలరావు మరియు పాఠశాల సిబ్బంది, స్థానిక సర్పంచ్ సేనాపతి దివ్యామురళి కి కృతజ్ఞతలు తెలియజేసారు. అదేవిధంగా పాఠశాలకి ముందు భాగంలో ఉన్న ఒక బోర్ వెల్ కుడా మరమ్మత్తులకు గురైన పక్షంలో, చుట్టుప్రక్కల ప్రజలు ఆయన దృష్టికి సమస్యను తీసుకువెళ్లిన వెంటనే, ఆ బోర్ ని కుడా బాగుచేయించారు.ఈ విధంగా మంచినీరు మరియు పారిశుధ్యం కి సంబంధించి ఎటువంటి సమస్య వచ్చిన స్థానిక సర్పంచ్ శరవేగంగా వేగంగా స్పందించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వైభవంగా శ్రీ రామలింగేశ్వర స్వామి తెప్పోత్సవం

విశాలాంధ్ర - నరసన్నపేట: పట్టణంలోని దేశవానిపేట -పసారువీధి సమీపంలో ఉన్న గడ్డయ్య పుష్కరిణిలో బుధవారం రాత్రి శ్రీ రామలింగేశ్వర స్వామి వారి తెప్పోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి స్వామివారికి ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం పుష్కరిణి లో స్వామివారి ఉత్సవ విగ్రహాలకు తెప్పోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, రమణ మూర్తి మాట్లాడుతూ కార్తీక మాసంలో ప్రజలందరూ దైవచింతలతో ఉంటూ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్, రోనంకి కృష్ణం నాయుడు, కూరాకుల, పొందర కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్, దామోదర నరసింహులు, మేజర్ పంచాయతీ వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, టిడిపి నాయకులు, బైరి భాస్కరరావు, సూరపు నారాయణదాసు, గొద్దు చిట్టిబాబు, బోయిన సతీష్, గోలివి రామారావు, కింజరాపు రామారావు, ఉన్న వెంకటేశ్వరరావు, జామి వెంకట్రావు, నేతింటి విశ్వేశ్వరరావు, ఊన్న అనిల్ కుమార్, రావాడ గణపతి రావు, బగ్గు రవి పాల్గొన్నారు.

రాష్ట్ర పోటీలకు టెన్నికాయిట్ జిల్లా జట్టు ఎంపిక

విశాలాంధ్ర-పలాస: పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో శనివారం మధ్యాహ్నం 2గంటలకు 14 ఏళ్ల లోపు విభాగంలో బాల బాలికల టెన్నికాయిట్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మల్లా సంతోష్ కుమార్, సుడియా వెంకట జోగారావు, రాష్ట్ర టెన్నికాయిట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పి. తవిటయ్య తెలిపారు. ఈ ఎంపికలలో పాల్గొను క్రీడాకారులు 01.01. 2011 తర్వాత పుట్టిన వారై ఉండాలని, ఎంపికలకు వచ్చే క్రీడాకారులు వయసు ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, నాలుగు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు నవంబరు 20, 21 తేదీలలో మందస మండలం సొండిపూడి ఉన్నత పాఠశాల మైదానంలో జరుగు రాష్ట్ర పోటీలలో పాల్గొంటారని పి.తవిటయ్య తెలిపారు.

తెలుగు యువత అధ్యక్షులుగా "రావాడగణపతి రావు"

విశాలాంధ్ర - నరసన్నపేట: నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులుగా రావాడ గణపతి రావు ఎన్ని కయ్యారు. గురువారం స్థానిక కళ్యాణ మండపంలో నిర్వహించిన టిడిపి శ్రేణుల ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి సమక్షంలో రావాడ గణపతి రావు తెలుగు యువత అధ్యక్షులుగా ప్రమాణం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలకు, యువతకు టిడిపి సిద్ధాంతాలను తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. నాపై నమ్మకంతో నరసన్నపేట నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షునిగా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడుకు, యువ గళం రథసారథి, లోకేష్ కు, కేంద్ర విమానయాన శాఖ మంత్రి, కింజరాపు రామ్మోహన్ నాయుడుకు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, కింజరాపు అచ్చం నాయుడు కు, నరసన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి కి, నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్, బగ్గు అర్చనకు హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

సెలవ్ పై కొత్తూరు తహసీల్దార్ బాలకృష్ణ ఇంచార్జి బాధ్యత లు సి.ఎస్ డి. టి భీమారాజుకు అప్పగింత

విశాలాంధ్ర-కొత్తూరు: కొత్తూరు తహసీల్దార్ బాలకృష్ణ సెలవ్ పెట్టారు ఈయన భాద్యతలు ను తాత్కాలికం గా సీఎస్ డి టి భీమరాజు కు పైఅధికారులు అప్పగించారు కాగా తహసీల్దార్ బాలకృష్ణ రెండు వివాద్దాల్లో చిక్కుకున్నారు ఒకటి, ఇంటి పట్టా. మంజూరు విషయం లొ ఒక మహిళా పట్ల అనుచితంగా వ్యవహరించారన్న అభియోగం రెండోది గత నెలలో జరిగిన కొత్తూరు పరిషత్ జనరల్ బాడీ సమావేశం లొ తహసీల్దార్ బాలకృష్ణ వైస్ ఎంపీపీ లోతు గెడ్లసి వరప్రసాద్ రావుతో జరిగిన వాదో పవాదాలు సంఘటన నేపథ్యం, ఈ సంఘటన పై మండల పరిషత్ సమావేశం తహసీల్దార్ పై చర్యలు కు తీర్మానం తో వైస్ ఎంపీపీ లోతు గెడ్డ. పలుమార్లు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసారు వీటిసీ దృష్టిలో పెట్టు కొని పై అధికారులు సూచనలు మేరకు తహసీల్దార్ బాలకృష్ణ సెలవ్ పెట్టారని సమాచారం

ఘనంగా ప్రారంభమైన మహామృత్యుంజయ యాగం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: కోటబొమ్మాళిలోని శ్రీ కొత్తమ్మతల్లి దేవాలయ ప్రాంగణంలో గురువారం నుంచి ప్రారంభమైన శ్రీ మహామృత్యుంజయ యాగంను ఆలయ ప్రధాన అర్చకులు సుసరాపు గణపతిశర్మ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి విఘ్నేశ్వర పూజ, పుణ్యావచనం, పంచాఘవ్యరాధాన, మార్జన, ప్రాశన మండలారాధన వంటి పూజా కార్యాక్రమాలుతో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది దంపతులు కూర్చొని ఈ యజ్ఞంలో కార్యక్రమాల్లో పాల్గొని పూనితల్కెయ్యారు. ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది ఋత్వీకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు గణపతి శర్మ మాట్లాడుతూ ఈ యాగం లోక కళ్యాణం కోసం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత సమాజంలో అన్ని విధాల పాప బీతి పెరిగిందని, దానిని పారద్రోలేందుకు ఇటువంటి యజ్ఞ యాగాలు ఎంతో అవసరమని ఆయన వివరించారు. అందుకోసం ఏడాదికోసారి కార్తీకమాసంలో ఇటువంటి విజ్ఞాన్ని చేపట్టి ప్రజలకు సుఖశాంతులు కలిగేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

రైతులకు అందించే సేవలపై ఇన్చార్జులకు శిక్షణ

విశాలాంధ్ర-టెక్కలి: రాష్ట్రీయ కృషి వికాస యోజన

పథకంలో భాగంగా రబి 2025- 26 సీజన్ లో వివిధ పంటలలో చేపట్టాల్సిన మేలైన యాజమాన్య పద్ధతులు మరియు సస్యరక్షణ చర్యలు గురించి టెక్కలి డివిజన్ రైతు సేవ కేంద్రాల ఇన్చార్జి లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి వై సురేష్ పాల్గొని రబీ పంటలైన వేరుసెనగ, నువ్వులు, మొక్కజొన్న పంటలలోని ఎరువులు యాజమాన్యం మరియు పురుగు తెగుళు యాజమాన్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆముదాలవలస శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ కిరణ్, టెక్కలి వ్యవసాయ సహాయ సంచాలకులు కే జగన్మోహన్రావు, టెక్కలి కోటబొమ్మాళి, నందిగాం మండల వ్యవసాయ అధికారులు ఎన్ శ్రీనివాసరావు, ఎస్ గోవిందరావు, పి శ్రీకాంత్ వర్మ, రైతు సేవ కేంద్రాల ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై దృష్టి

పలాస ఎమ్మెల్యే శిరీష

విశాలాంధ్ర-పలాస: పలాస నియోజవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారిస్తున్నామని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం ప్రజా దర్బార్ నిర్వహించారు. నేరుగా ప్రజల నుంచి ఎమ్మెల్యే గౌతు శిరీష వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకు వస్తే తక్షణమే పరిష్కరించడం జరుగుతుందని చెప్పారు. గ్రామాల్లో సిసి రోడ్లు, మురికి కాలువలు నిర్మాణం చేపడుతున్నామన్నారు. సీసీ రోడ్లు, వీధి దీపాలు, విద్యుత్ స్తంభాలు, తదితర సమస్యలు

వచ్చాయని, కొన్ని సమస్యలను వెంటనే అధికారులుతో మాట్లాడి పరిష్కారం చేశామన్నారు. ఈ కార్య క్రమంలో ఏపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి విఠల్ రావు లొడగల కామేశ్వరరావు యాదవ్, గురిటి సూర్యనారాయణ గాలి కృష్ణారావు డొక్కరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

విహెచ్పి జిల్లా కన్వీనర్ రాజశేఖర్

విశాలాంధ్ర -సంతబొమ్మాళి: విద్యార్థులు చదువుతోపాటుఆధ్యాత్మికచింతనఅలవర్చుకోవాలని శ్రీకాకుళం జిల్లా విశ్వహిందూ పరిషత్ కన్వీనర్ బాదాన రాజశేఖర్ అన్నారు.సంతబొమ్మాళి మండలం, వెల్లేవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు?ఉదార మనస్కులు అల్లు మోహన్ సౌజన్యంతో భగవద్గీత గ్రంథాలను ఆయన గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ, భగవద్గీత యొక్క ఆవశ్యకతను, గొప్పదనాన్ని గురించి వివరించారు. విద్యార్థి దశ నుంచే ఈ పవిత్ర గ్రంథాన్ని పఠించడం అలవాటు చేసుకోవాలని. గీతా పారాయణం వలన విద్యార్థులలో ఉత్తమమైన నైతిక విలువలు, ధర్మానురక్తి, ఆత్మవిశ్వాసం, కర్తవ్య నిష్ఠ వంటి మహోన్నత గుణాలు వృద్ధి చెందుతాయని అన్నారు. శ్రీ కృష్ణ భగవానుడి దివ్యసందేశం కేవలం పూజామందిరానికే పరిమితంకాకుండా, ప్రతిఒక్క ఇంటిని, ప్రతి ఒక్కహృదయాన్ని చేరాలి. ఆ విధమైన మహోన్నత సంస్కారమే మన భారతీయ సనాతన ధర్మానికి మూలమన్నారు. ప్రతి ఒక్కరూ తమ గృహాలలో గీతాగ్రంథాన్ని నిత్యం స్మరించుకోవాలని హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు, మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి సూరిబాబు మాస్టర్ తదితర పెద్దలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐతం కళాశాలలో పుస్తక ఆవిష్కరణ

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలోని ఐతం ఇంజినీరింగ్ కళాశాలలో డేటా సైన్స్ విభాగానికి చెందిన అధ్యాపకులు ప్రొఫెసర్ జయవర్ధనరావు సాహుకారు మరియు ప్రొఫెసర్ చుండూరు అనిల్ కుమార్ లు సంయుక్తంగా రచించిన అకాడమియా కోసం కృత్రిమ మేధస్సు అద్భుత సౌందర్యం అనే పుస్తకాన్ని గురువారం కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో సైబర్ భద్రత, కృత్రిమ మేధస్సు, యంత్ర అభ్యాసం వంటి సాంకేతికతలు సమాజ భద్రతకు ప్రధాన ఆధారాలు అవుతున్నాయన్నారు. వేగంగా పెరుగుతున్న సైబర్ దాడులను అరికట్టడంలో మేధస్సు ఆధారిత విధానాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని భావించారు. విద్యార్థులు పరిశోధకులు ఈ రంగాల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే, భవిష్యత్తులో సైబర్ భద్రత రంగంలో కొత్త ఆవిష్కరణలకు దారి తీస్తాయ అని పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో డైరెక్టర్ తోపాటు ప్రిన్సిపాల్ డా. ఎఎస్ శ్రీనివాసరావు, డీన్ఆర్అండ్డి డా.డి శ్రీరాములు, సిఎస్టి హెచ్ఒడి డా. టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: జాతీయ లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలని, రాజీకి అనుకూలమైన కేసులు పరిష్కరించుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి ఎం.రోషిణి తెలిపారు. గురువారం స్థానిక మునిసిపెట్ కోర్ట్ లో కోటబొమ్మాళి న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, బ్యాంకు సిబ్బందితో వేరువేరు గా సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలలో ఆమె మాట్లాడుతూ రాజీకి అనుకూలమైన అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు ఇరు పార్టీల అంగీకారం తో పరిష్కరించుకోవాలని, లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అని ఆమె తెలియజేశారు. అలాగే లోక్ అదాలత్ లో సివిల్ కేసులు పరిష్కారమైతే కోర్టు ఫీజు కూడా వాపసు ఇవ్వబడుతోందని ఆమె తెలిపారు. ఈ సమావేశాలు లో కోటబొమ్మాళి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు లఖినేని శ్రీనివాసులు, ఇతర న్యాయవాదులు, పి. రమేష్, పల్లి వాసుదేవ రావు, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, నౌపాడ మరియు జలుమూరు పోలీస్ అధికారులు, బ్యాంకుల న్యాయ సలహా న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

58వ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

-14వ తేదీ నుండి 20వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు

విశాలాంధ్ర-టెక్కలి: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా టెక్కలి శాఖా గ్రంథాలయంలో ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారిని బీ. రూపవతి గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని స్థానిక తహసిల్దార్ ఎం సత్యం మరియు పంచాయతీ కార్యదర్శి ఏ వెంకట శ్రీనివాసరావు చేతుల మీదగా 58వ గ్రంథాలయ వారోత్సవాలు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రూపవతి మాట్లాడుతూ ఈ వారోత్సవాల్లో గ్రంథాలయానికి సంబంధించి వివిధ కార్యక్రమాలు వారం రోజులు పాటు ఉంటాయని, పాఠకులకు విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వారోత్సవాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠకులు, ప్రజలు స్థానికులు పాల్గొని ఈ కార్యక్రమాలని విజయవంతం చేయాలని కోరారు.

కరపత్రాలు అవిష్కరణ

విశాలాంధ్ర-మందస: మండలం సొండిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ నెల 20 ,21 తేదీలలో రెండు రోజులపాటు జరగనున్న రాష్ట్రస్థాయి టెన్ని కోయిట్ టోర్నమెంట్ పోటీలకు సంబంధించి గురువారం పాఠశాల ఆవరణలో కరపత్రము, మరియు బ్యాడ్జిలను గ్రామస్తులు ఉపాధ్యాయుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు సుందర సాల్మ న్, సిబ్బంది మరియుసిహెచ్ .శ్రీనివాసరావు (సర్పంచి ప్రతినిధి) ,తలగాన మహేష్ (ఎస్ఎంసి చైర్పర్సన్ ప్రతినిధి ,)చింతాడ. లక్ష్మీనారాయణ, కోనారి.సింహాద్రి, మద్ది. వరప్రసాద్, మద్ది .మధుబాబు ,ఎలుముల సత్యం,పాల్గొన్నారు.

కార్యకర్తకు అండగా ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర-పలాస: తెలుగు దేశం పార్టీ సభ్యత్వం నమోదు చేసుకోవడం ద్వారా ప్రమాద సమయంలో పార్టీ అండగా

ఉంటుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం ఇటీవల కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన ఘటనలో తొక్కిసలాటలో డొక్కరి అమ్మడమ్మ మృతి చెందడంతో ఆమె భర్త డొక్కరి రాజారావుకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష రూ. 5 లక్షలు చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీని నమ్ముకుని ఉండడం వల్ల ప్రమాదవశాత్తు మృతి చెందితే ప్రమాద భీమా ఆర్థికంగా ఆదుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గాలి కృష్ణారావు డొక్కరి శంకర్ బద్ద నాగరాజు దువ్వాడ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సందడిగా ఫ్రెషర్స్ డే

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం సందడిగా ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.అడ్డయ్య మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమని, విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలన్నారు. వర్సిటీ ప్రధాన గేటు ముందు విద్యార్థులు మాబ్ డ్యాన్స్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ప్రిన్సిపాల్లు డాక్టర్ సీహెచ్. రాజశేఖరరావు, డాక్టర్ ఎం. అనూరాధ, డాక్టర్ కె. స్వప్నవాహిని, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
శ్రీకాకుళం
పేజీ : 3
శుక్రవారం 14, నవంబర్ 2025

కేంద్ర విద్యాశాఖ బృందం
ఆదర్శ పాఠశాల సందర్శన

విశాలాంధ్ర-రణస్థలం: కేంద్ర విద్యాశాఖ లో భాగంగా పి. యం. శ్రీ పాఠశాల పర్యవేక్షణకు రాష్ట్రంలో రెండు పాఠశాల సందర్శనలో భాగంగా గురువారం స్థానిక రణస్థలం కొండములగాం మోడల్ స్కూల్ ను కేంద్ర విద్యాశాఖ డైరెక్టర్ పి. వేణుగోపాల్, రీజినల్ ఆఫీసర్ రాజేంద్ర కుమార్ వర్మ, కన్సేలడెంట్ విజయ్ చౌదరి రాష్ట్ర విద్యాశాఖ సి. మ్యాట్ సభ్యులు, ఆర్. జె. డి. విజయ్ భాస్కర్, డి. ఇ. ఓ ఏ. రవిబాబు, ఏ. పి. సి. డా. శశి భూషన్, డిప్యూటీ. డి యి. ఓ విజయకుమారి స్థానిక ఎంఈవో బి1 త్రినాదరావు ఎంఈవో - 2లావణ్య తదితరులు సందర్శించారు. ఇప్పటి వరకు అమలైన పి. యం. సి నిధుల వివరాలను వారు పరిశీలించారు. అలాగే పాఠశాలలో ప్రతీ అంశాన్ని పరిశీలన చేస్తూ ప్రిన్సిపాల్ శ్రీధర్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు తగిన సూచనలు

చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఉత్తమ విద్యాభివృద్ధి సాధనకు కృషి చేయాలని చెప్పారు. పాఠశాల ఆవరణలో మొక్క నాటారు. పాఠశాల పర్యావరణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

సరైన పద్ధతిలో గణితాన్ని బోధించాలి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : సరైన బోధనా పద్ధతుల్లో గణితాన్ని బోధిస్తే అంతకు గొప్ప కార్యక్రమం మరొక్కటి ఉండదని గణిత అవధాని మద్దు తిరుపతి రావు మాస్టర్ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆద్వర్యంలో తేలుకుంచి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా గురువారం ఎన్.ఎస్.ఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ సంతోష్ కుమార్ అధ్యక్షతన గణిత దశావధానం కార్యక్రమాన్ని నిర్వహించారు. కంచిలి మండలం బూరగాం గ్రామానికి చెందిన గణిత అవధాని మద్దు తిరుపతి రావు మాస్టర్ కార్యక్రమంలో పాల్గొని గణితంలో వివిధ అంశాలు పైన విద్యార్థులు పృచ్ఛకులుగా వ్యవహరిస్తూ అడిగిన ప్రశ్నలకు క్షణాల్లో సమాధానాలు చెప్పి, చివరలో అవధాని చేసిన ధారణ కార్యక్రమం అంటే మొదటి నుండి చివరి వరకు అడిగిన ప్రశ్న జవాబులు గుర్తు పెట్టుకొని వరుసగా చెప్పడం అందరినీ ఆశ్చర్య పర్చింది. పృచ్ఛకులుగా డిగ్రీ విద్యార్థులు సాయి ప్రియా, మమత బెహరా పద్మావతి, పూజిత, విజయ,చరణ్,భాస్కర హరీష్‌లు వ్యవహరించారు. ఘన మూలాలు, సమస్య పూరణం, పంచమ మూలాలు, క్యాలెండర్,మన సంకలనం వంటి పది అంశాల పై అష్టావధానం నిర్వహించారు. ఈ సందర్భంగా అవధాని మాట్లాడుతు గణితం అన్ని సబ్జెక్టులు కంటే చాలా సులభంగా అర్థం అవుతుంది, వినోద దాయకమైన, విజ్ఞాన దాయకమైన అంశమని అన్నారు. దారణ,ధార,సృజనల సమ్మేళనమే గణిత అవధానం అని వివరించారు. ఈ సందర్భంగా అవధానిని ఘనంగా సత్కరించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఎన్.ఎస్.ఎస్. పి.ఓలు మాట్లాడుతు ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులో గణితం పట్ల భయాన్ని పోగొట్టి ఖచ్ఛితత్వాన్ని గణిత సాధనలో వేగాన్ని విద్యార్థుల్లో కల్గిస్థాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు నాగేశ్వర రావు, హేమరావు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు కృషి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు కోసం అందరం కృషి చేద్దామని, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఉపాధ్యక్షులు ఉర్లం శివతేజ అన్నారు. స్థానిక ఎస్సీ కోలనీ ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు, పుస్తకాల బ్యాగ్ లను, పుస్తకాల కిట్లను, మండలవీధి ప్రసాద్ గురుస్వామి, కుప్పిలి చిత్రలేఖన ఉపాధ్యాయులు రవితేజ్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల కోసం అడిగిన వెంటనే సహాయమందించిన, న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు మేనేజర్ డా.టి.మణికంఠ రావుకు ప్రత్యేక ధన్యవాదాలని, బాలల దినోత్సవంతోపాటు, ఆయన జన్మదినం పురస్కరించుకొని చిన్నారులకు ముందస్తు సేవలందించారన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ బి.గౌతమి, న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ కిల్లారి.వెంకట రమణ, కె.శివ మాట్లాడుతూ దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా

నవంబర్ 14న దేశమంతా పిల్లల పండుగను వేడుకగా జరుపుకుంటారని, పిల్లల చిరునవ్వులోని అమాయకత్వం, వారి హృదయాల్లోని స్వచ్ఛత, ప్రకాశవంతంగా అలా వెలుగుతూనే ఉండాలన్నారు. ఈ సేవా కార్యక్రమంలో చిన్నారులు, ఉపాధ్యాయులు, న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు సిబ్బంది, కింజరాపు. తవిటి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పరీదీపేట సర్పంచ్ చెక్ పవర్ పునరుద్దరణ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: మండలం పరీదేపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ కొత్తకోట పూర్ణచంద్రరావు చెక్ పవర్ను పునరుద్ధరిస్తూ గురువారం డీపీవో ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనుల బిల్లుల చెల్లింపుపై అధికారులకు అందిన ఫిర్యాదుపై సర్పంచ్ చెక్‌పవర్‌ను రద్దు చేశారు. అయితే ఫిర్యాదుదారులకు నిధులు తిరిగి చెల్లించడం, హైకోర్టులో ఉన్న కేసు వెనక్కి తీసుకోవడంతో సర్పంచ్కు చెక్ పవర్‌ను పునరుద్ధరించారు. చెక్ పవర్ పునరుద్ధరణ తో గ్రామంలోని ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు అవకాశం ఏర్పడింది.

మాతృత్వం వరం - దత్తత ఒక మార్గం: ఎంపీడీవో

విశాలాంధ్ర-ఆమదాలవలస: సమాజంలో కుటుంబ వ్యవస్థ పటిష్టమైందని భూమి మీద మానవ మనుగడ కు సృష్టిలో మహిళకు మాతృత్వం ఒక వరమన చట్టపరమైన దత్తత మరో మార్గమని ఎంపీడీవో రోణంకి వెంకట్రావు అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ దత్తత అవగాహన మాసోత్సవాలు, బాలల హక్కుల వారో త్సవాల్లో భాగంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడా రు. సమాజంలో వివిధ కారణాలవల్ల కన్నవారికి అవసరం లేని పిల్లలను అనవసరంగా చంపే హక్కు ఎవరికీ లేదని సమీప ఆరోగ్య కేంద్రాల వద్ద ఏర్పా టుచేసిన ఊయలలో వేయాలని తెలిపారు. మిషన్ వాత్సల్య బాలల రక్షణ కార్యక్రమంలో భాగంగా బాలల రక్షణా విభాగం ప్రతినిధి ఎస్ గీత మాట్లా డుతూ అవాంచిత గర్భం దాల్చి పిల్లలను కన్నవారు బాలల రక్షిత గృహాలకు ఎవరి ద్వారా అయినా అప్పగించవచ్చని వారి పేర్లను గోప్యంగా ఉంచబడనని తెలిపారు. ఈ అంశాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఎవరైనా అవాంఛిత గర్భం దాల్చి న పిల్లలను వద్దనుకుంటే బయటగాని,చెత్త కుప్పల్లోగాని లేదా మురికి కాలువ లో గాని పడేయకుండా అటు వంటి పిల్లల సంరక్షణ గురించి ఏర్పాటు చేసిన ఊయ లలో వేయమని లేదా బాలల సక్షేమ సమితి ద్వారా శిశు గృహాలకు అప్పగించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ లు కె లీలారాణి, వెంకటలక్ష్మి తెలిపారు. అలాగే పిల్లలను చట్ట ప్రకారం దత్తత తీసుకోవాలని తల్లితండ్రులు మిషన్ వాత్సల్య వెబ్ సైట్లో దరఖాస్తు చేసుకొని దత్తత పొందవచ్చు అని అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు, బాలల పై లైంగిక వేధింపులు నివా రణ, బాలలు మత్తు పదార్థాలకు బానిసలు

కాకుండా సమాజములో అందరూ బాధ్యతాయుతంగా పని చేసి, పిల్లల హక్కులను కాపాడాలని అందుకు, ప్రతి గ్రామములో సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటు అయిన గ్రామ స్థాయి బాలల కమిటీలు, బాల్య వివాహ నిషేధ కమిటీలు సమర్ధవంతంగా పనిచేసి బాలల హక్కులు భంగం కలగకుండా గ్రామాలను స్నేహ పూర్వ గ్రామా లుగా తీర్చిదిద్దాలని బాలల రక్షణ విభాగం ప్రతినిధి శ్రీనివాసరావు, డి మౌనిక, డి నవీన్ లు తెలిపారు. ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్య ర్యంలో విద్యార్థులకు బాలల హక్కులు, డ్రగ్ అడిషన్ గూర్చి, పోక్సో చట్టం పై మరియు బాల్య వివాహ నిషే ధ చట్టం పై అవగాహన కల్పించారు. జొన్నవలస గవర్నమెంట్ హాస్పిటల్ లో వద్దు అనుకొని, వదిలి వేయబడిన పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఊయలను స్థానిక వైద్య సిబ్బంది తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమములో మహిళా సమరక్షణ కార్యదర్శులు, సెక్రటరీ లు పాల్గొన్నారు.

కళింగ వైశ్య అభివృద్ధికి కృషి చేస్తాం: దుంప గోవిందరావు

విశాలాంధ్ర-టెక్కలి: తెలుగుదేశం పార్టీలో తన బాధ్యతలు మరింతగా పెరిగాయని ఇటీవలే ఆంధ్రప్రదేశ్ కళింగ వైశ్య సంక్షేమ సంఘు, డెవలప్మెంట్ డైరెక్టర్‌గా నియమితులైన దుంప గోవిందరావు అన్నారు. గురువారం ఆయన నిమ్మాడలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో నిరంతరం పార్టీ అభివృద్ధి కోసం కృషిచేసిన నాకు పార్టీ అధిష్టానం గుర్తించి ఈ పదవిని కట్టబెట్టడం గర్వకారణం అన్నారు. ఈ పదవి తనకు కట్టబెట్టేందుకు కృషిచేసిన కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు, వైశ్య సంఘం రాష్ట్ర కన్వీనర్ బోయిన గోవిందరాజులు నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని తెలిపారు. నా బొందిలో ప్రాణం ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీ కోసమే పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తన శ్రేయస్సు కోరే నేతలు, కార్యకర్తలు, అభిమానులకు పేరుపేరునా తన అభినందనలు తెలియజేశారు.



జెమ్స్ వైద్యుల సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-కవిటి: ఉద్దానంలో జెమ్స్ ఆసుపత్రి ద్వారా వైద్యులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని సర్పంచ్ ప్రతినిధి దేవరాజు సాహు, టీడీపీ మహిళ మండలాధ్యక్షురాలు దేవకి సరోజ్‌కుమార్ జెన్న, మాణిక్యేశ్వరి హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు అన్నారు. ఈ మేరకు గురువారం మాణిక్యపురం గ్రామంలో జెమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మాణిక్యేశ్వరి హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యుల సౌజన్యంతో మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఇందులో సుమారుగా 400 మందికి రోగులకు పలు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. వారి సేవలను గ్రామ పెద్దలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ధనలక్ష్మి, భాస్కరరావు మహంతి, జేమ్స్ ఆసుపత్రి వైద్యులు, పీహెచ్సీ, జేమ్స్ ఆసుపత్రి వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మాణిక్యేశ్వరి హెల్పింగ్ హాండ్స్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వన సమారాధన విజయవంతం చేయండి

విశాలాంధ్ర- విశాఖపట్నం: రాష్ట్ర లేబర్ అండ్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ మంత్రి వాసం శెట్టి సుభాష్ ఆధ్వర్యం లో ఈ నెల 16 వ తేదీ ఆదివారం అమలా పురం వద్ద గీత కులాల భారీ వన సమారాధన ఏర్పాటు చేశారని, ఈ కార్యక్రమానికి మన విశాఖ పట్నం నుండి బారియెత్తున తరలి వెళ్దాం అని ఉత్తరాంధ్ర యాత సంక్షేమ,అభివృద్ధి సంఘం అధ్యక్షుడు రాజు గౌడ్ యాత పిలుపునిచ్చారు. గాజువాక నుండి రాయుడు శివ రామ కృష్ణ , దొమ్మేటి అప్పారావు, గొడ్డి కన్నా రావు, కొప్పు శెట్టి కనక శేఖర్ ఏర్పాట్లు చూస్తున్నారన్నారు. విశాఖ సిటీ నుండి అప్పారి శ్రీవిద్య, సంపంగి శ్రీనివాసు, పిల్లి జై రామ్, కట్టా మల్లేశ్వర రావు, రెడ్డి వెంకటేశ్వర రావు, నెల్లి కొండ గౌడ్, కడలి సుబ్బారావు, చెల్లు బోయిన గోవింద్, కేతా గంగ రాజు, కృష్ణ గౌడ్, భీమిలి నుండి నరాల సత్తి బాబు, బొక్కా రమేశ్ తదితరులు ఏర్పాట్లు చూస్తున్నారని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

ఉక్కు కార్మికుల సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర - గాజువాక : విశాఖ ఉక్కు కర్మాగారం లో కార్మికులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని స్టీల్ ఇంటక్ ఉక్కు యాజమాన్యానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు గురువారం ప్లాంట్ జనరల్ మేనేజర్ (హెచ్.ఆర్) ఎన్. బాను కు ఇంటక్ ప్రతినిధి వర్గం వినతి పత్రం అందజేసింది . ఈ సందర్భంగా ఇంటక్ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజ శేఖర్ , స్టీల్ ఇంటక్ అధ్యక్షులు పి.వి.రమణ మూర్తి మాట్లాడుతూ ఉక్కు యాజమాన్యం నిర్దేశించిన మేరకు ఉక్కు ఉత్పత్తి, ఉత్పదకల్లో భాగస్వాములై కృషి చేస్తున్నారని అన్నారు. ఉక్కులో మ్యాన్ పవర్ కొరత తీవ్రంగా ఉందని ,తద్వారా ఉక్కు ఉద్యోగులపై పని బారం పెరిగిందని అన్నారు . తక్షణమే మ్యాన్ పవర్ పెంచాలని , మ్యాన్ పవర్ తక్కువగా ఉండటం వల్ల కార్మికులు సెలవులు వాడటం లేదని అన్నారు. ఈ సమస్య వల్ల ఈ ఎల్స్ వాడటం లేదని అన్నారు. ఈ ఎల్ ఎన్క్యాష్మెంట్ కు అవకాశం ఇస్తే ఉద్యోగుల పిల్లలకు స్కూల్ ఫీజు లు , ఇతర అవసరాలకు ఉపయోగ పడతాయని అన్నారు .ఈ ఎల్స్ అధికారులకు మాదిరిగా 200 లీవ్స్ నుండి 300 లీవ్స్ ఇచ్చినట్లయితే కార్మికులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఇంటక్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ము ప్రసాద్ , సీనియర్ నాయకులు నడుపూరు వెంకన్న ,కోరిబిల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాగరదుర్గ అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవం

విశాలాంధ్ర - పద్మనాభం: మద్ది గ్రామంలో శ్రీ సాగర దుర్గామాత ఆలయం మొదటి వార్షికోత్సవం గురువారం ఎంత ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక అతిథులుగా శ్రీ పరమాత్మ ఆనంద గిరి స్వామి, శ్రీ శ్రావణ చైతన్యానంద స్వామి జీలు ఆలయ ప్రథమ వార్షికోత్సవానికి విచ్చేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయాన్నే భీమిలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ మజ్జి శ్రీనివాసరావు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. తరువాత అమ్మవారికి పూజలు,హెూమాలు జరిపించారు..మద్ది పంచాయతి పరిదిలో చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ ,భీమిలి నియోజకవర్గం ఇన్చార్జ్ చిన్న శ్రీను కుమార్తె సిరమ్మ హాజరై అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించి అనంతరం అన్నదాన సమరాధములో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాలాధారణ కలిగిన భవానీలకు స్వామీలకు, సాధారణ భక్తులకు భారీ ఎత్తున అన్న సమారాధన నిర్వహించినారు. సుమారు 3000 మందికి అన్నసంతర్పణ కార్యక్రమం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ జడ్పీ వైస్ చైర్మన్ ఎస్ గిరిబాబు, స్థానిక సర్పంచ్ బి సన్యాసమ్మ, ఎంపీటీసీ లక్ష్మీ తులసి, వైసిపి మండల యువత అధ్యక్షులు బి సత్యనారాయణ, మండలంలోని వివిధ పంచాయతీల నుంచి వచ్చిన ప్రజాప్రతినిధులు నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.